## అపొస్తలుడైన పౌలు

# కొలొస్సయులకు వ్రాసిన పత్రిక

ఈ పత్రిక కూడా పౌలుచే వ్రాయబడిందని నిర్ధారించబడినది. అపొస్తలుడైన పౌలు కొలస్సయులను ఉద్దేశించి సమకాలీన సంఘ పరిస్థితులను గూర్చి వ్రాయుచు, తప్పుడు సిద్ధాంతములను బోధించువారి ఉపదేశములను అనుసరించ వద్దనియు, దైవస్వరుపుడైన క్రీస్తు నందు వేరుపారి, ఆయనను హత్తుకొని ఉండవలెనని, దుర్బోధ వలన కలిగిన అక్రమ ప్రవర్తనను చక్కదిద్దు కొనవలెనని హెచ్చరించెను. ఈ పత్రికను పౌలు రోమ చెరసాలలో ఉన్నప్పుడు క్రీ॥శ. 55 సం॥రల నుండి 63 సం॥రల మధ్యకాలంలో ఉన్నప్పుడు వ్రాసి వుండవచ్చును. ఈ పత్రికలో 95 వచనములు, నాలుగు అధ్యాయాలుగా విభజింపబడింది.

### కొలస్సయులకు వ్రాసిన పత్రిక-అనుక్రమణిక

| అధ్యా. వచ | పాఠ్య సారాంశము |
|---|---|
| 1:1-8 | శుభవచనములు |
| 1:9-14 | కృతజ్ఞతా స్తుతి-ప్రార్థన |
| 1:12-23 | క్రీస్తు మూర్తి మత్వము-ఆయన పని |
| 1:24-29 | క్రీస్తు పనిలో పౌలు వంతు |
| 2:1-7 | క్రీస్తు తోటి ఐక్యము |
| 2:8-17 | నిరర్థకమైన తత్వజ్ఞానము |
| 2:18-23 | దేవదూతా రాధన |
| 3:1-4 | క్రీస్తుతో లేపబడినవారి ఫలములు |
| 3:5-11 | అవిధేయుల మీదికి దేవుని ఉగ్రత |
| 3:12-17 | ప్రభువు మిమ్మును క్షమించినలాగున మీరును క్షమించుడి |
| 3:18-25 | క్రైస్తవ కుటుంబ జీవితము |
| 4:1 | యజమానులకు హెచ్చరిక |
| 4:2-6 | ప్రార్థనయందు నిలుకడగా ఉండి కృతజ్ఞతగలవారై ఉండుడి |
| 4:7-9 | తుకికి, ఒనేసిమును పంపుటను గూర్చి |
| 4:10-18 | అభివందనములతో ముగింపు |



*1*

# THE EPISTLE OF PAUL TO COLASSIANS

## అపొస్తలుడైన పౌలు

## కొలొస్సయులకు వ్రాసిన పత్రిక

*This epistle was sent because of some difficulties which arose among the Colossians, probably from false teachers, in consequence of which they sent to the apostle. The scope of the epistle is to show, that all hope of man's redemption is founded on Christ, in whom alone are all complete fulness, perfections, and sufficiency. The Colossians are cautioned against the devices of judaizing teachers, and also against the notions of carnal wisdom, and human inventions and traditions, as not consistent with full reliance on Christ. In the first two chapters the apostle tells them what they must believe, and in the two last what they must do; the doctrine of faith, and the precepts of life for salvation.*

## COLASSIANS 1

*The apostle Paul salutes the Colossians, and blesses God for their faith, love, and hope. (1-8)* Paul, an apostle of Jesus Christ by the will of God, and Timotheus our brother, *2* To the saints and faithful brethren in Christ which are at Colosse: Grace be unto you, and peace, from God our Father and the Lord Jesus Christ. 3 We give thanks to God and the Father of our Lord Jesus Christ, praying always for you, *4* Since we heard of your faith in Christ Jesus, and of the love which ye have to all the saints, *5* For the hope which is laid up for you in heaven, whereof ye heard before in the word of the truth of the gospel; *6* Which is come unto you, as it is in all the world; and bringeth forth fruit, as it doth also in you, since the day ye heard of it, and knew the grace of God in truth: *7* As ye also learned of Epaphras our dear fellowservant, who is for you a faithful minister of Christ; *8* Who also declared unto us your love in the Spirit.

## 1వ అధ్యాయము

### శుభవచనములు

కొలొస్సయిలో ఉన్న పరిశుద్ధులకు, అనగా క్రీస్తునందు విశ్వాసులైన సహోదరులకు దేవుని చిత్తము వలన క్రీస్తుయేసు అపొస్తలుడైన పౌలును, సహోదరుడైన తిమోతియును శుభమని చెప్పి వ్రాయునది. 2 మన తండ్రియైన దేవుని నుండి కృపయు సమాధానమును మీకు కలుగును గాక. 3 పరలోకమందు మీకొరకు ఉంచబడిన నిరీక్షణనుబట్టి, క్రీస్తుయేసునందు మీకు కలిగియున్న విశ్వాసమును గూర్చియు, పరిశుద్ధులందరి మీద మీకున్న ప్రేమను గూర్చియు మేము విని, 4 ఎల్లప్పుడు మీ నిమిత్తము ప్రార్థనచేయుచు, మన ప్రభువగు యేసుక్రీస్తు యొక్క తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము. 5 మీయొద్దకు వచ్చిన సువార్త సత్యమును గూర్చిన బోధవలన ఆ నిరీక్షణను గూర్చి మీరు ఇంతకుముందు వింటిరి. 6 ఈ సువార్త సర్వలోకములో ఫలించుచు, వ్యాపించుచున్నట్టుగా

మీరు దేవుని కృపను గూర్చి విని సత్యముగా గ్రహించిన నాట నుండి మీలో సయితము
ఫలించుచు వ్యాపించుచున్నది. 7 ఎపఫ్రా అను మా ప్రియుడైన తోడిదాసుని వలన మీరు
ఈ సంగతులను నేర్చుకొంటిరి. 8 అతడు మా విషయములో నమ్మకమైన క్రీస్తు పరిచారకుడు;
అతడు ఆత్మయందలి మీ ప్రేమను మాకు తెలిపినవాడు.

*All true Christians are brethren one to another. Faithfulness runs through every character and relation of the Christian life. Faith, hope, and love, are the three principal graces in the Christian life, and proper matter for prayer and thanksgiving. The more we fix our hopes on the reward in the other world, the more free shall we be in doing good with our earthly treasure. It was treasured up for them, no enemy could deprive them of it. The gospel is the word of truth, and we may safely venture our souls upon it. And all who hear the word of the gospel, ought to bring forth the fruit of the gospel, obey it, and have their principles and lives formed according to it. Worldly love arises, either from views of interest or from likeness in manners; carnal love, from the appetite for pleasure. To these, something corrupt, selfish, and base always cleaves. But Christian love arises from the Holy Spirit, and is full of holiness.*

*Prays for their fruitfulness in spiritual knowledge. (9-11)* For this
cause we also, since the day we heard it, do not cease to pray for you,
and to desire that ye might be filled with the knowledge of his will in
all wisdom and spiritual understanding; *10* That ye might walk worthy
of the Lord unto all pleasing, being fruitful in every good work, and
increasing in the knowledge of God; *11* Strengthened with all might,
according to his glorious power, unto all patience and longsuffering
with joyfulness;

## కృతజ్ఞతా స్తుతి – ప్రార్థన

9 అందుచేత ఈ సంగతి వినిననాటనుండి మేమును మీ నిమిత్తము ప్రార్థన
చేయుట మానక, మీరు సంపూర్ణ జ్ఞానమును ఆత్మ సంబంధమైన వివేకమునుగలవారును,
10 ఆయన చిత్తమును పూర్ణముగా గ్రహించినవారునై, ప్రతి సత్కార్యములో సఫలులగుచు,
దేవుని విషయమైన జ్ఞానమందు అభివృద్ధి పొందుచు, అన్ని విషయములలో ప్రభువును
సంతోషపెట్టునట్లు, ఆయనకు తగినట్టుగా నడుచుకొనవలెననియు, 11 ఆనందముతో కూడిన
పూర్ణమైన ఓర్పును దీర్ఘశాంతమును కనుపరచునట్లు ఆయన మహిమ శక్తినిబట్టి సంపూర్ణ
బలముతో బలపరచబడవలెననియు,

*The apostle was constant in prayer, that the believers might be filled with the knowledge of God's will, in all wisdom. Good words will not do without good works. He who undertakes to give strength to his people, is a God of power, and of glorious power. The blessed Spirit is the author of this. In praying for spiritual strength, we are not straitened, or confined in the promises, and should not be so in our hopes and desires. The grace of God in the hearts of believers is the power of God; and there is glory in this power. The special use of this strength was for sufferings. There is work to be done, even when we are suffering. Amidst all their trials they gave thanks to the Father of our Lord Jesus, whose special grace fitted them to partake of the inheritance provided for the saints. To bring about this change, those were made willing subjects of Christ, who were slaves of Satan.*







Gives a glorious view of Christ. (12-23) And sets out his own
character, as the apostle of the Gentiles. (24-29) 12 Giving thanks
unto the Father, which hath made us meet to be partakers of the
inheritance of the saints in light: 13 Who hath delivered us from the
power of darkness, and hath translated us into the kingdom of his
dear Son: 14 In whom we have redemption through his blood, even
the forgiveness of sins: 15 Who is the image of the invisible God, the
firstborn of every creature: 16 For by him were all things created, that
are in heaven, and that are in earth, visible and invisible, whether
they be thrones, or dominions, or principalities, or powers: all things
were created by him, and for him: 17 And he is before all things, and
by him all things consist. 18 And he is the head of the body, the
church: who is the beginning, the firstborn from the dead; that in all
things he might have the preeminence. 19 For it pleased the Father
that in him should all fulness dwell; 20 And, having made peace
through the blood of his cross, by him to reconcile all things unto
himself; by him, I say, whether they be things in earth, or things in
heaven. 21 And you, that were sometime alienated and enemies in
your mind by wicked works, yet now hath he reconciled 22 In the body
of his flesh through death, to present you holy and unblameable and
unreproveable in his sight: 23 If ye continue in the faith grounded
and settled, and be not moved away from the hope of the gospel,
which ye have heard, and which was preached to every creature which
is under heaven; whereof I Paul am made a minister; 24 Who now
rejoice in my sufferings for you, and fill up that which is behind of the
afflictions of Christ in my flesh for his body's sake, which is the
church: 25 Whereof I am made a minister, according to the
dispensation of God which is given to me for you, to fulfil the word of
God; 26 Even the mystery which hath been hid from ages and from
generations, but now is made manifest to his saints: 27 To whom
God would make known what is the riches of the glory of this mystery
among the Gentiles; which is Christ in you, the hope of glory: 28 Whom
we preach, warning every man, and teaching every man in all wisdom;
that we may present every man perfect in Christ Jesus: 29 Whereunto
I also labour, striving according to his working, which worketh in me
mightily.

12 తేజోవాసులైన పరిశుద్ధుల స్వాస్థ్యములో పాలివారమగుటకు మనలను
పాత్రులనుగాచేసిన తండ్రికి మీరు కృతజ్ఞతాస్తుతులు చెల్లింపవలెననియు దేవుని
బతిమాలుచున్నాము. 13 ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారములో నుండి
విడుదల చేసి, తాను ప్రేమించిన తన కుమారునియొక్క రాజ్య నివాసులనుగా చేసెను.
14 ఆ కుమారునియందు మనకు విమోచనము, అనగా పాపక్షమాపణ కలుగుచున్నది.

## క్రీస్తు మూర్తిమత్వము – ఆయన పని

15 ఆయన అదృశ్యదేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆదిసంభూతుడై యున్నాడు.
16 ఏలయనగా, ఆకాశమందున్నవియు భూమి యందున్నవియు, దృశ్యమైనవి గాని
అదృశ్యమైనవి గాని అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను ప్రధానులైనను

అధికారములైనను, సర్వమును ఆయనయందు సృజింపబడెను, సర్వమును ఆయన ద్వారాను ఆయననుబట్టియు సృజింప బడెను. 17 ఆయన అన్నిటికంటె ముందుగా ఉన్నవాడు; ఆయనే సమస్తమునకు ఆధార భూతుడు. 18 సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు; ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము, ఆయన ఆదియై యుండి మృతులలో నుండి లేచుటలో ఆదిసంభూతు డాయెను. 19 ఆయనయందు సర్వసంపూర్ణత నివసింపవలెననియు, ఆయన సిలువరక్తముచేత సంధిచేసి, ఆయన ద్వారా సమస్తమును, అవి భూలోక మందున్నవైనను పరలోకమందున్నవైనను, 20 వాటినన్నిటిని ఆయనద్వారా తనతో సమాధాన పరచు కొనవలెననియు తండ్రి అభీష్టమాయెను. 21 మరియు గతకాలమందు దేవునికి దూరస్థులును, మీ దుష్క్రియలవలన మీ మనస్సులో విరోధభావము గలవారునై యుండిన మిమ్మునుకూడ 22 తన సన్నిధిని పరిశుద్ధులుగాను నిర్దోషులుగాను నిరపరాధులుగాను నిలువబెట్టుటకు ఆయన మాంసయుక్తమైన దేహమందు మరణము వలన ఇప్పుడు మిమ్మును సమాధాన పరచెను. 23 పునాదిమీద కట్టబడినవారై స్థిరముగా ఉండి, మీరు విన్నట్టియు, ఆకాశముక్రింద ఉన్న సమస్త సృష్టికి ప్రకటింపబడినట్టియు ఈ సువార్తవలన కలుగు నిరీక్షణ నుండి తొలగిపోక, విశ్వాసమందు నిలిచియుండినయెడల ఇది మీకు కలుగును. పౌలను నేను ఆ సువార్తకు పరిచారకుడనైతిని.

## క్రీస్తు పనిలో పౌలు వంతు

24 ఇప్పుడు మీకొరకు నేను అనుభవించుచున్న శ్రమలయందు సంతోషించుచు, సంఘము అను ఆయన శరీరము కొరకు క్రీస్తు పడినపాట్లలో కొదువైన వాటియందు నావంతు నా శరీరమందు సంపూర్ణము చేయుచున్నాను. 25 దేవుని వాక్యమును, అనగా యుగములలోను తరములలోను మరుగు చేయబడియున్న మర్మమును సంపూర్ణముగా ప్రకటించుటకు, మీ నిమిత్తము నాకు అప్పగింపబడిన దేవుని ఏర్పాటు ప్రకారము, 26 నేను ఆ సంఘమునకు పరిచారకుడనైతిని. 27 అన్యజనులలో ఈ మర్మము యొక్క మహిమైశ్వర్యము ఎట్టిదో అది, అనగా మీ యందున్న క్రీస్తు మహిమ నిరీక్షణయై యున్నాడను సంగతిని దేవుడు తన పరిశుద్ధులకు తెలియపరచగోరి ఇప్పుడు ఆ మర్మమును వారికి బయలుపరచెను. 28 ప్రతి మనుష్యుని క్రీస్తునందు సంపూర్ణునిగా చేసి ఆయనయెదుట నిలువ బెట్టవలెనని, సమస్తవిధములైన జ్ఞానముతో మేము ప్రతి మనుష్యునికి బుద్ధిచెప్పుచు, ప్రతి మనుష్యునికి బోధించుచు, ఆయనను ప్రకటించుచున్నాము. 29 అందునిమిత్తము నాలో బలముగా, కార్యసిద్ధి కలుగజేయు ఆయన క్రియాశక్తిని బట్టి నేను పోరాడుచు ప్రయాసపడుచున్నాను.

*Christ in his human nature, is the visible discovery of the invisible God, and he that hath seen Him hath seen the Father. Let us adore these mysteries in humble faith, and behold the glory of the Lord in Christ Jesus. He was born or begotten before all the creation, before any creature was made; which is the Scripture way of representing eternity, and by which the eternity of God is represented to us. All things being created*







*by Him, were created for him; being made by his power, they were made according to his pleasure, and for his praise and glory. He not only created them all at first, but it is by the word of his power that they are upheld. Christ as Mediator is the Head of the body, the church; all grace and strength are from him; and the church is his body. Both the sufferings of the Head and of the members are called the sufferings of Christ, and make up, as it were, one body of sufferings. But He suffered for the redemption of the church; we suffer on other accounts; for we do but slightly taste that cup of afflictions of which Christ first drank deeply. A Christian may be said to fill up that which remains of the sufferings of Christ, when he takes up his cross, and after the pattern of Christ, bears patiently the afflictions God allots to him*

## COLASSIANS 2

*The apostle expresses his love to, and joy in believers. (1-7) He cautions against the errors of heathen philosophy; also against Jewish traditions, and rites which had been fulfilled in Christ. (8-17)* For I would that ye knew what great conflict have for you, and for them at Laodicea, and for as many as have not seen my face in the flesh; *2* That their hearts might be comforted, being knit together in love, and unto all riches of the full assurance of understanding, to the acknowledgement of the mystery of God, and of the Father, and of Christ; *3* In whom are hid all the treasures of wisdom and knowledge. 4 And this I say, lest any man should beguile you with enticing words. *5* For though I be absent in the flesh, yet am I with you in the spirit, joying and beholding your order, and the stedfastness of your faith in Christ. *6* As ye have therefore received Christ Jesus the Lord, so walk ye in him: *7* Rooted and built up in him, and stablished in the faith, as ye have been taught, abounding therein with thanksgiving. *8* Beware lest any man spoil you through philosophy and vain deceit, after the tradition of men, after the rudiments of the world, and not after Christ. *9* For in him dwelleth all the fulness of the Godhead bodily. *10* And ye are complete in him, which is the head of all principality and power: *11* In whom also ye are circumcised with the circumcision made without hands, in putting off the body of the sins of the flesh by the circumcision of Christ: *12* Buried with him in baptism, wherein also ye are risen with him through the faith of the operation of God, who hath raised him from the dead.

## 2వ అధ్యాయము

మీ కొరకును, లవొదికయ వారి కొరకును, శరీరరీతిగా నా ముఖము చూడనివారందరికొరకును 2 నేను ఎంతగా పోరాడుచున్నానో మీరు తెలిసికొనగోరుచున్నాను. వారు ప్రేమయందు అతుకబడి, సంపూర్ణ గ్రహింపుయొక్క సకలైశ్వర్యము కలిగినవారై, దేవుని మర్మమైయున్న క్రీస్తును, స్పష్టముగా తెలిసికొన్నవారై, తమ హృదయములలో ఆదరణపొందవలెనని వారందరి కొరకు పోరాడుచున్నాను. 3 బుద్ధిజ్ఞానముల సర్వసంపదలు ఆయనయందే గుప్తములైయున్నవి.

## క్రీస్తుతోటి ఐక్యము – నిరర్థకమైన తత్వజ్ఞానము

4 ఎవడైనను చక్కని మాటలచేత మిమ్మును మోసపరచకుండునట్లు ఈ సంగతిని
చెప్పుచున్నాను. 5 నేను శరీరవిషయములో దూరముగా ఉన్నను ఆత్మ విషయములో మీతో
కూడ ఉండి, మీ యోగ్యమైన ప్రవర్తను క్రీస్తునందలి మీ స్థిర విశ్వాసమును చూచి
ఆనందించుచున్నాను. 6 కావున మీరు ప్రభువైన క్రీస్తుయేసును అంగీకరించిన విధముగా
ఆయనయందు వేరుపారినవారై, యింటివలె కట్టబడుచు, 7 మీరు నేర్చుకొనిన ప్రకారముగా
విశ్వాసమందు స్థిరపరచబడుచు, కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటయందు విస్తరించుచు, ఆయన
యందుండి నడుచుకొనుడి. 8 ఆయనను అనుసరింపక మనుష్యుల పారంపర్యాచారమును,
అనగా ఈ లోకసంబంధమైన మూలపాఠములను అనుసరించి మోసకరమైన నిరర్థకతత్వ
జ్ఞానముచేత మిమ్మును చెరపట్టుకొని పోవువాడెవడైనా ఉండునేమో అని జాగ్రత్తగా ఉండుడి.
9 ఏలయనగా దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది;
10 మరియు ఆయనయందు మీరును సంపూర్ణులై యున్నారు; ఆయన సమస్త ప్రధానులకును
అధికారులకును శిరస్సై యున్నాడు; 11 మీరును క్రీస్తు సున్నతియందు, శరీరేచ్ఛలతోకూడిన
స్వభావమును విసర్జించి ఆయనయందు చేతులతో చేయబడని సున్నతి పొందితిరి.
12 మీరు బాప్తిస్మ మందు ఆయనతోకూడా పాతిపెట్టబడినవారై ఆయనను మృతులలో
నుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడ లేచితిరి.

13 And you, being dead in your sins and the uncircumcision of
your flesh, hath he quickened together with him, having forgiven you
all trespasses; *14* Blotting out the handwriting of ordinances that
was against us, which was contrary to us, and took it out of the way,
nailing it to his cross; *15* And having spoiled principalities and powers,
he made a shew of them openly, triumphing over them in it. 16 Let
no man therefore judge you in meat, or in drink, or in respect of an
holyday, or of the new moon, or of the sabbath days: *17* Which are a
shadow of things to come; but the body is of Christ.

13 మరియు అపరాధముల వలనను, శరీరమందు సున్నతిపొందక యుండుట
వలనను మీరు మృతులై యుండగా, దేవుడు వ్రాతరూపకమైన ఆజ్ఞల వలన మన మీద
ఋణముగాను మనకు విరోధముగా నుండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి,
14 దానిమీది చేవ్రాతను తుడిచివేసి, మనకు అడ్డములేకుండ, దానిని ఎత్తివేసి మన
అపరాధములన్నిటిని క్షమించి, ఆయనతో కూడ మిమ్మును జీవింపచేసెను; 15 ఆయన
ప్రధానులను అధికారులను నిరాయుధులనుగా చేసి, సిలువచేత జయోత్సవముతో వారిని
పట్టి తెచ్చి బాహాటముగా వేడుకకు కనుపరచెను. 16 కాబట్టి అన్నపానముల
విషయములోనైనను, పండుగ అమావాస్య విశ్రాంతిదినము అనువాటి విషయములోనైనను,
మీకు తీర్పు తీర్చ నెవనికిని అవకాశమియ్యకుడి. 17 ఇవి రాబోవువాటి ఛాయయే గాని
నిజ స్వరూపము క్రీస్తులో ఉన్నది.



4



*The soul prospers when we have clear knowledge of the truth as it is in Jesus. When we not only believe with the heart, but are ready, when called, to make confession with the mouth. Knowledge and faith make a soul rich. The stronger our faith, and the warmer our love, the more will our comfort be. The treasures of wisdom are hid, not from us, but for us, in Christ. These were hid from proud unbelievers, but displayed in the person and redemption of Christ. See the danger of enticing words; how many are ruined by the false disguises and fair appearances of evil principles and wicked practices! Be aware and afraid of those who would entice to any evil; for they aim to spoil you. All Christians have, in profession at least, received Jesus Christ the Lord, consented to him, and taken him for theirs. We cannot be built up in Christ, or grow in him, unless we are first rooted in him, or founded upon him. Being established in the faith, we must abound therein, and improve in it more and more. God justly withdraws this benefit from those who do not receive it with thanksgiving; and gratitude for his mercies is justly required by God. There is a philosophy which rightly exercises our reasonable faculties; a study of the works of God, which leads us to the knowledge of God, and confirms our faith in him. But there is a philosophy which is vain and deceitful; and while it pleases men's fancies, hinders their faith: such are curious speculations about things above us, or no concern to us. Those who walk in the way of the world, are turned from following Christ. We have in Him the substance of all the shadows of the ceremonial law. All the defects of it are made up in the gospel of Christ, by his complete sacrifice for sin, and by the revelation of the will of God. To be complete, is to be furnished with all things necessary for salvation. By this one word "complete," is shown that we have in Christ whatever is required. "In him," not when we look to Christ, as though he were distant from us, but we are in him, when, by the power of the Spirit, we have faith wrought in our hearts by the Spirit, and we are united to our Head. The circumcision of the heart, the crucifixion of the flesh, the death and burial to sin and to the world, and the resurrection to newness of life, set forth in baptism, and by faith wrought in our hearts, prove that our sins are forgiven, and that we are fully delivered from the curse of the law.*

*Against worshipping angels; and against legal ordinances. (18-23)*

*18* Let no man beguile you of your reward in a voluntary humility and
worshipping of angels, intruding into those things which he hath not
seen, vainly puffed up by his fleshly mind, *19* And not holding the
Head, from which all the body by joints and bands having nourishment
ministered, and knit together, increaseth with the increase of God.
*20* Wherefore if ye be dead with Christ from the rudiments of the
world, why, as though living in the world, are ye subject to ordinances,
*21* (Touch not; taste not; handle not; *22* Which all are to perish with
the using;) after the commandments and doctrines of men? *23* Which
things have indeed a shew of wisdom in will worship, and humility,
and neglecting of the body; not in any honour to the satisfying of the
flesh.

18 అతి వినయాసక్తుడై దేవదూతారాధనయందు ఇచ్ఛ కలిగి, తాను చూచిన వాటిని
గూర్చి గొప్పగా చెప్పుకొనుచు, తన శరీరసంబంధమైన మనస్సువలన ఊరక ఉప్పొంగుచు,
శిరస్సును హత్తుకొనని వాడెవడును మీ బహుమానమును అపహరింపనియ్యకుడి. 19 ఆ
శిరస్సు మూలముగా సర్వశరీరము కీళ్లచేతను నరముల చేతను పోషింపబడి అతుకబడినదై,

దేవునివలన కలుగు వృద్ధితో అభివృద్ధి పొందుచున్నది. 20 మీరు క్రీస్తుతోకూడ లోకముయొక్క మూలపాఠముల విషయమై మృతిపొందినవారైతే లోకములో బ్రదుకుచున్నట్టుగా మనుష్యుల ఆజ్ఞలను పద్ధతులను అనుసరించి 21 చేతపట్టుకొనవద్దు, రుచి చూడవద్దు, ముట్టవద్దు అను విధులకు మీరు లోబడనేల? 22 అవన్నియు వాడుకొనుట చేత నశించిపోవును. 23 అట్టివి స్వేచ్ఛారాధన విషయములోను, వినయ విషయములోను దేహశిక్ష విషయములోను జ్ఞానరూపకమైనవని ఎంచబడుచున్నవేగాని, శరీరేచ్ఛానిగ్రహ విషయములో ఏ మాత్రమును ఎన్నిక చేయదగినవి కావు.

*It looked like humility to apply to angels, as if men were conscious of their unworthiness to speak directly to God. But it is not warrantable; it is taking that honour which is due to Christ only, and giving it to a creature. There really was pride in this seeming humility. Those who worship angels, disclaim Christ, who is the only Mediator between God and man. It is an insult to Christ, who is the Head of the church, to use any intercessors but him. When men let go their hold of Christ, they catch at what will stand them in no stead. The body of Christ is a growing body. And true believers cannot live in the fashions of the world. True wisdom is, to keep close to the appointments of the gospel; in entire subjection to Christ, who is the only Head of his church. Self-imposed sufferings and fastings, might have a show of uncommon spirituality and willingness for suffering, but this was not "in any honour" to God.*

## COLASSIANS 3

*The Colossians exhorted to be heavenly-minded; (1-4)* If ye then be risen with Christ, seek those things which are above, where Christ sitteth on the right hand of God. *2* Set your affection on things above, not on things on the earth. *3* For ye are dead, and your life is hid with Christ in God. *4* When Christ, who is our life, shall appear, then shall ye also appear with him in glory

## 3వ అధ్యాయము

### క్రీస్తుతో లేపబడినవారి ఫలములు

మీరు క్రీస్తుతోకూడ లేపబడినవారైతే పైనున్న వాటినే వెదకుడి, అక్కడ క్రీస్తు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండియున్నాడు. 2 పైనున్నవాటి మీదనే గాని భూసంబంధమైన వాటి మీద మనస్సు పెట్టుకొనకుడి; 3 ఏలయనగా మీరు మృతిపొందితిరి, మీ జీవము క్రీస్తుతోకూడ దేవునియందు దాచబడియున్నది. 4 మనకు జీవమైయున్న క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీరును ఆయనతో కూడ మహిమయందు ప్రత్యక్ష పరచబడుదురు.

*As Christians are freed from the ceremonial law, they must walk the more closely with God in gospel obedience. As heaven and earth are contrary one to the other, both cannot be followed together; and affection to the one will weaken and abate affection to the other. Those that are born again are dead to sin, because its dominion is broken, its power gradually subdued by the operation of grace, and it shall at length be extinguished by the perfection of glory. To be dead, then, means this, that those who have the Holy Spirit, mortifying within them the lusts of the flesh, are able to despise earthly things, and to desire those that are heavenly. Christ is, at present, one whom we have not seen; but our comfort is, that our life is safe with him.*







*To mortify all corrupt affections; (5-11) 5* Mortify therefore your members which are upon the earth; fornication, uncleanness, inordinate affection, evil concupiscence, and covetousness, which is idolatry: *6* For which things' sake the wrath of God cometh on the children of disobedience: *7* In the which ye also walked some time, when ye lived in them. *8* But now ye also put off all these; anger, wrath, malice, blasphemy, filthy communication out of your mouth. *9* Lie not one to another, seeing that ye have put off the old man with his deeds; *10* And have put on the new man, which is renewed in knowledge after the image of him that created him: *11* Where there is neither Greek nor Jew, circumcision nor uncircumcision, Barbarian, Scythian, bond nor free: but Christ is all, and in all.

5 కావున భూమిమీదనున్న మీ అవయవములను, అనగా జారత్వమును, అపవిత్రతను, కామాతురతను, దురాశను, విగ్రహారాధనయైన ధనాపేక్షను చంపి వేయుడి. 6 వాటి వలన దేవుని ఉగ్రత అవిధేయుల మీదికి వచ్చును. 7 పూర్వము వారి మధ్య జీవించినప్పుడు మీరును వీటిని అనుసరించి నడుచుకొంటిరి. 8 ఇప్పుడైతే మీరు కోపము, ఆగ్రహము, దుష్టత్వము, దూషణ, మీనోట బూతులు అను వీటనన్నిటిని విసర్జించుడి. 9 ఒకనితో ఒకడు అబద్ధమాడకుడి; ఏలయనగా ప్రాచీన స్వభావమును దాని క్రియలతో కూడ మీరు పరిత్యజించి, 10 జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించినవాని పోలిక చొప్పున నూతన పరచబడుచున్న నవీన స్వభావమును ధరించుకొనియున్నారు. 11 ఇట్టివారిలో గ్రీసుదేశస్థుడని యూదుడని భేదము లేదు; సున్నతి పొందుటయని సున్నతి పొందక పోవుటయని భేదము లేదు; పరదేశియని సిథియనుడని దాసుడని స్వతంత్రుడని లేదు గాని, క్రీస్తే సర్వమును అందరిలో ఉన్నవాడునై యున్నాడు.

*It is our duty to mortify our members which incline to the things of the world. Mortify them, kill them, suppress them, as weeds or vermin which spread and destroy all about them. Continual opposition must be made to all corrupt workings, and no provision made for carnal indulgences. Occasions of sin must be avoided: the lusts of the flesh, and the love of the world; and covetousness, which is idolatry; love of present good, and of outward enjoyments. It is necessary to mortify sins, because if we do not kill them, they will kill us. The gospel changes the higher as well as the lower powers of the soul, and supports the rule of right reason and conscience, over appetite and passion. There is now no difference from country, or conditions and circumstances of life. It is the duty of every one to be holy, because Christ is a Christian's All, his only Lord and Saviour, and all his hope and happines*

*To live in mutual love, forbearance, and forgiveness; (12-17)* Put on therefore, as the elect of God, holy and beloved, bowels of mercies, kindness, humbleness of mind, meekness, longsuffering; *13* Forbearing one another, and forgiving one another, if any man have a quarrel against any: even as Christ forgave you, so also do ye. *14* And above all these things put on charity, which is the bond of perfectness. *15* And let the peace of God rule in your hearts, to the which also ye

are called in one body; and be ye thankful. *16* Let the word of Christ
dwell in you richly in all wisdom; teaching and admonishing one
another in psalms and hymns and spiritual songs, singing with grace
in your hearts to the Lord. *17* And whatsoever ye do in word or deed,
do all in the name of the Lord Jesus, giving thanks to God and the
Father by him.

12 కాగా, దేవునిచేత ఏర్పరచబడినవారును పరిశుద్ధులును ప్రియులునైన వారికి
తగినట్లు, మీరు జాలిగల మనస్సును, దయాళుత్వమును, వినయమును, సాత్వికమును,
దీర్ఘశాంతమును ధరించుకొనుడి. 13 ఎవడైనను తనకు హానిచేసెనని యొకడనుకొనినయెడల
ఒకని నొకడు సహించుచు ఒకని నొకడు క్షమించుడి, ప్రభువు మిమ్మును క్షమించినలాగున
మీరును క్షమించుడి. 14 వీటన్నిటిపైన పరిపూర్ణతకు అనుబంధమైన ప్రేమను ధరించుకొనుడి.
15 క్రీస్తు అనుగ్రహించు సమాధానము మీ హృదయములలో ఏలుచుండనియ్యుడి; ఇందుకొరకే
మీరొక్క శరీరముగా పిలువబడితిరి; మరియు కృతజ్ఞులై యుండుడి. 16 సంగీతములతోను
కీర్తనలతోను ఆత్మ సంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధి చెప్పుచు
కృపాసహితముగా మీ హృదయములలో దేవుని గూర్చి గానముచేయుచు, సమస్త విధములైన
జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి. 17 మరియు మాటచేత
గాని క్రియచేత గాని, మీరేమి చేసినను ప్రభువైన యేసుద్వారా తండ్రియైన దేవునికి
కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు, సమస్తమును ఆయన పేరట చేయుడి.

*It is our duty to mortify our members which incline to the things of the world. Mortify them, kill them, suppress them, as weeds or vermin which spread and destroy all about them. Continual opposition must be made to all corrupt workings, and no provision made for carnal indulgences. Occasions of sin must be avoided: the lusts of the flesh, and the love of the world; and covetousness, which is idolatry; love of present good, and of outward enjoyments. It is necessary to mortify sins, because if we do not kill them, they will kill us. The gospel changes the higher as well as the lower powers of the soul, and supports the rule of right reason and conscience, over appetite and passion. There is now no difference from country, or conditions and circumstances of life. It is the duty of every one to be holy, because Christ is a Christian's All, his only Lord and Saviour, and all his hope and happiness.*

*To practise the duties of wives and husbands, children, parents,
and servants. (18-25)* Wives, submit yourselves unto your own
husbands, as it is fit in the Lord. *19* Husbands, love your wives, and
be not bitter against them. *20* Children, obey your parents in all things:
for this is well pleasing unto the Lord. *21* Fathers, provoke not your
children to anger, lest they be discouraged. *22* Servants, obey in all
things your masters according to the flesh; not with eyeservice, as
menpleasers; but in singleness of heart, fearing God: *23* And
whatsoever ye do, do it heartily, as to the Lord, and not unto men;
*24* Knowing that of the Lord ye shall receive the reward of the
inheritance: for ye serve the Lord Christ. *25* But he that doeth wrong
shall receive for the wrong which he hath done: and there is no respect
of persons.







### క్రైస్తవ కుటుంబ జీవితము

18 భార్యలారా, మీ భర్తలకు విధేయులై యుండుడి; ఇది ప్రభువునుబట్టి యుక్తమై
యున్నది. 19 భర్తలారా, మీ భార్యలను ప్రేమించుడి; వారిని నిష్ఠురపెట్టకుడి. 20 పిల్లలారా,
అన్ని విషయములలో మీ తల్లిదండ్రుల మాట వినుడి; ఇది ప్రభువునుబట్టి మెచ్చుకొనతగినది.
21 తండ్రులారా, మీ పిల్లల మనస్సు కృంగకుండునట్లు వారికి కోపము పుట్టింపకుడి. 22 దాసులారా,
మనుష్యులకు సంతోషపెట్టు వారైనట్టు కంటికి కనబడవలెనని కాక, ప్రభువునకు భయపడుచు
శుద్ధాంతఃకరణగలవారై, శరీరమునుబట్టి మీ యజమానులైనవారికి అన్ని విషయములలో
విధేయులై యుండుడి. 23 ప్రభువువలన స్వాస్థ్యమును ప్రతిఫలముగా పొందుదుమని
యెరుగుదురు 24 గనుక, మీరేమి చేసినను అది మనుష్యుల నిమిత్తము కాక ప్రభువు నిమిత్త
మని మనస్ఫూర్తిగా చేయుడి; మీరు ప్రభువైన క్రీస్తునకు దాసులైయున్నారు. 25 అన్యాయము
చేసినవానికి తాను చేసిన అన్యాయముకొలది మరల లభించును, పక్షపాతముండదు.

*The epistles most taken up in displaying the glory of the Divine grace, and magnifying the Lord Jesus, are the most particular in pressing the duties of the Christian life. We must never separate the privileges and duties of the gospel. Submission is the duty of wives. But it is submission, not to a severe lord or stern tyrant, but to her own husband, who is engaged to affectionate duty. And husbands must love their wives with tender and faithful affection. Dutiful children are the most likely to prosper. And parents must be tender, as well as children obedient. Servants are to do their duty, and obey their masters' commands, in all things consistent with duty to God their heavenly Master. They must be both just and diligent; without selfish designs, or hypocrisy and disguise.*

## COLASSIANS 4

*Masters to do their duty towards servants. (1) Persons of all ranks
to persevere in prayer, and Christian prudence. (2-6)* Masters, give unto
your servants that which is just and equal; knowing that ye also have
a Master in heaven. Continue in prayer, and watch in the same with
thanksgiving; *3* Withal praying also for us, that God would open unto
us a door of utterance, to speak the mystery of Christ, for which I am
also in bonds: *4* That I may make it manifest, as I ought to speak. 5
Walk in wisdom toward them that are without, redeeming the time.
*6* Let your speech be alway with grace, seasoned with salt, that ye
may know how ye ought to answer every man.

## 4వ అధ్యాయము

### వ్యక్తిగత శుభములు – ముగింపు

యజమానులారా, పరలోకములో మీకును యజమానుడున్నాడని యెరిగి,
న్యాయమైనదియు ధర్మానుసారమైనదియు మీ దాసులయెడల చేయుడి. 2 ప్రార్థన యందు
నిలకడగా ఉండి కృతజ్ఞతగలవారై దానియందు మెలకువగా ఉండుడి. 3 మరియు నేను
బంధకములలో ఉంచబడుటకు కారణమైన క్రీస్తు మర్మమును గూర్చి నేను బోధింపవలసిన

విధముగానే ఆ మర్మమును వెల్లడిపరచునట్లు 4 వాక్యము చెప్పుటకు అనుకూలమైన
సమయము దేవుడు దయచేయవలెనని మాకొరకు ప్రార్థించుడి. 5 సమయము పోనియ్యక
సద్వినియోగము చేసికొనుచు, సంఘమునకు వెలుపటి వారియెడల జ్ఞానము కలిగి నడుచు
కొనుడి. 6 ప్రతి మనుష్యునికి ఏలాగు ప్రత్యుత్తర మియ్యవలెనో అది మీరు తెలిసి కొనుటకై
మీ సంభాషణ ఉప్పు వేసినట్టు ఎల్లప్పుడు రుచిగలదిగాను కృపాసహితముగాను ఉండనియ్యుడి.

*The apostle proceeds with the duty of masters to their servants. Not only justice is required of them, but strict equity and kindness. Let them deal with servants as they expect God should deal with themselves. No duties can be done aright, unless we persevere in fervent prayer, and watch therein with thanksgiving. The people are to pray particularly for their ministers. Believers are exhorted to right conduct towards unbelievers. Be careful in all converse with them, to do them good, and recommend religion by all fit means. Diligence in redeeming time, commends religion to the good opinion of others. Even what is only carelessness may cau862863se a lasting prejudice against the truth. Let all discourse be discreet and seasonable, as becomes Christians*

*The apostle refers to others for an account of his affairs. (7-9) Sends greetings; and concludes with a blessing. (10-18)* All my state shall
Tychicus declare unto you, who is a beloved brother, and a faithful
minister and fellowservant in the Lord: *8* Whom I have sent unto you
for the same purpose, that he might know your estate, and comfort
your hearts; *9* With Onesimus, a faithful and beloved brother, who is
one of you. They shall make known unto you all things which are
done here. *10* Aristarchus my fellowprisoner saluteth you, and Marcus,
sister's son to Barnabas, (touching whom ye received commandments:
if he come unto you, receive him;) *11* And Jesus, which is called
Justus, who are of the circumcision. These only are my fellowworkers
unto the kingdom of God, which have been a comfort unto me.
*12* Epaphras, who is one of you, a servant of Christ, saluteth you,
always labouring fervently for you in prayers, that ye may stand perfect
and complete in all the will of God. *13* For I bear him record, that he
hath a great zeal for you, and them that are in Laodicea, and them in
Hierapolis. *14* Luke, the beloved physician, and Demas, greet you.
*15* Salute the brethren which are in Laodicea, and Nymphas, and the
church which is in his house. *16* And when this epistle is read among
you, cause that it be read also in the church of the Laodiceans; and
that ye likewise read the epistle from Laodicea. *17* And say to
Archippus, Take heed to the ministry which thou hast received in the
Lord, that thou fulfil it. *18* The salutation by the hand of me Paul.
Remember my bonds. Grace be with you. Amen.

7 ప్రియసహోదరుడును, ప్రభువునందు నమ్మకమైన పరిచారకుడును, నాతోడి
సేవకుడునైన తుకికు నన్ను గూర్చిన సంగతులన్నియు మీకు తెలియజేయును. 8 మీరు
మా స్థితి తెలిసికొనునట్లును మీ హృదయములను అతడు ఆదరించునట్లును, అతనిని,
అతనితోకూడ నమ్మకమైన ప్రియసహోదరుడైన ఒనేసిమును మీయొద్దకు పంపుచున్నాను;
9 ఇతడు మీయొద్దనుండి వచ్చినవాడే; వీరిక్కడి సంగతులన్నియు మీకు తెలియజేతురు.



7



10 నాతో కూడా చెరలో ఉన్న అరిస్తార్కును, బర్నబాకు సమీప జ్ఞాతియైన మార్కును
మీకు వందనములు చెప్పుచున్నారు; ఈ మార్కును గూర్చి మీరు ఆజ్ఞలు పొందితిరి,
ఇతడు మీయొద్దకు వచ్చినయెడల ఇతని చేర్చుకొనుడి. 11 మరియు యూస్తు అను యేసు
కూడ మీకు వందనములు చెప్పుచున్నాడు. వీరు సున్నతి పొందినవారిలో చేరిన వారు,
వీరు మాత్రమే దేవుని రాజ్యము నిమిత్తము నా జతపనివారై యున్నారు, వీరి వలన నాకు
ఆదరణ కలిగెను. 12 మీలో ఒకడును క్రీస్తుయేసు దాసుడునైన ఎపఫ్రా మీకు వందనములు
చెప్పుచున్నాడు; మీరు సంపూర్ణులును, ప్రతి విషయములో దేవుని చిత్తమును గూర్చి
సంపూర్ణాత్మ నిశ్చయత గలవారునై నిలుకడగా ఉండవలెనని ఇతడెల్లప్పుడును మీకొరకు
తన ప్రార్థనలలో పోరాడుచున్నాడు. 13 ఇతడు మీకొరకును, లవొదికయ వారికొరకును,
హియెరా పొలివారి కొరకును బహు ప్రయాసపడుచున్నాడని ఇతనిని గూర్చి
సాక్ష్యమిచ్చుచున్నాను. 14 లూకా అను ప్రియుడైన వైద్యుడును, దేమాయు మీకు
వందనములు చెప్పుచున్నారు. 15 లవొదికయలో ఉన్న సహోదరులకును, నుంఫాకును,
వారి యింట ఉన్న సంఘమునకును వందనములు చెప్పుడి. 16 ఈ పత్రిక మీరు
చదివించుకొనిన తరువాత లవొదికయ వారి సంఘములోను చదివించుడి; లవొదికయకు
వ్రాసి పంపిన పత్రికను మీరును చదివించుకొనుడి. 17 మరియు – ప్రభువునందు నీకు
అప్పగింపబడిన పరిచర్యను నెరవేర్చుటకు దాని గూర్చి జాగ్రత్త పడుమని అర్ఖిప్పుతో చెప్పుడి.
18 పౌలను నేను స్వహస్తముతో నా వందనములు వ్రాయుచున్నాను; నా బంధకములను
జ్ఞాపకము చేసికొనుడి. కృప మీకు తోడైయుండును గాక.

*Ministers are servants to Christ, and fellow-servants to one another. They have one Lord, though they have different stations and powers for service. It is a great comfort under the troubles and difficulties of life, to have fellow Christians caring for us. Circumstances of life make no difference in the spiritual relation among sincere Christians; they partake of the same privileges, and are entitled to the same regards. What amazing changes Divine grace makes! Faithless servants become faithful and beloved brethren, and some who had done wrong, become fellow-workers of good. Paul had differed with Barnabas, on the account of this Mark, yet he is not only reconciled, but recommends him to the churches; an example of a truly Christian and forgiving spirit. If men have been guilty of a fault, it must not always be remembered against them. We must forget as well as forgive.*